నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
వైఎస్ఆర్ కడప
ఆదివారం 23 మార్చి 2025 : పేజీలు 8


# హత్య సినిమాపై సునీల్ ఫిర్యాదు

## ఐదుగురిపై కేసు నమోదు



**కడప క్రైమ్ - మేజర్ న్యూస్**

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ ఫిర్యాదు మేరకు ఐదుగురిపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. హత్య సినిమాలో తనతో పాటు తన తల్లిని క్రూరంగా చిత్రీకరించారని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏ1గా వైఎస్ అవినాష్ అన్న యూత్ వాట్సప్ గ్రూప్ అడ్మిన్ పవన్ కుమార్‌పై కేసు నమోదు చేశారు. ఏ2గా వైఎస్సార్సీపీ సోషల్ మీడియా కడప అడ్మిన్‌పై కేసు నమోదు చేశారు. హత్య మిగతా 2పేజీలో




# సంగతేంటి?

**ముఖం చాటేస్తున్న వైసీపీ జడ్పీటీసీలు**

**క్యాంపుపై అసంతృప్తి.. జారుకునేందుకు యత్నం**

**చైర్మన్ ఎన్నికకు గైర్హాజరయ్యే అవకాశం**

**ఎన్నికకు సంబంధించి నేడు నోటిఫికేషన్ జారీ**

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. వైసీపీలో లుకలుకలు మొదలయ్యాయి. జడ్పీటీసీలు అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఈనెల 24 నుంచి తమ జడ్పీటీసీలను క్యాంపుకు తరలించాలని వైసీపీ అధిష్టానం నిర్ణయించింది. అయితే ఒప్పందం మేరకు తమకు చెల్లిస్తామని చెప్పిన మొత్తం చెల్లించాలని పట్టుబడుతున్నారు. లేకుంటే తాము చైర్మన్ ఎన్నికకు హాజరయ్యేది లేదని తేల్చి చెబుతున్నారు. ఇదే విషయాన్ని కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డికి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పి రవీంధ్రనాధరెడ్డికి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఆమేరకు జడ్పీటీసీలు రెండు దఫాలుగా రహస్య సమావేశం నిర్వహించారు. తమ డిమాండ్‌ను పార్టీ అధినేత వైయస్ జగన్ దృష్టికి తీసుకెళ్ళాలని భావిస్తున్నారు. కానీ, ఆపార్టీ చైర్మన్ అభ్యర్థి రాంగోవిందరెడ్డి మాత్రం జడ్పీటీసీల డిమాండ్‌కు అంగీకరించేది లేదని మొండికేస్తున్నట్లు సమాచారం. మరోవైపు టీడీపీలో అంతర్మథనం కొనసాగుతోంది. తమ పార్టీ తరుపున అభ్యర్థిని పోటీలో నిలపాలా? లేదా? అనేదానిపై స్పష్టత లేదు. అయితే మెజారిటీ వైసీపీ జడ్పీటీసీలు చైర్మన్ ఎన్నికకు గైర్హాజరయ్యేలా టీడీపీ నేతలు పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఫలితంగా కోరం లేక సమావేశం వాయిదా పడే అవకాశం ఉంది. టీడీపీ ఎత్తులకు పసిగట్టిన వైసీపీ తమ జడ్పీటీసీలు చేజారకుండా క్యాంపుకు తరలించాలని నిర్ణయించారు. ఆదివారం లేదా సోమవారం క్యాంపు ఏర్పాటు చేసే అవకాశం కనిపిస్తోంది. మిగతా 2పేజీలో

చింతకుంటలో
చెట్టుపై పడిన పిడుగు
2లో

# అడ్డు..అదుపు లేదు..



**అనుమతుల మాటున ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు**

**రూపురేఖలు మారిన నాగసానిపల్లి చెరువు**

**ఎండుతున్న పంటలు.. అడుగంటుతున్న బోర్లు**

**ఐదురోజులుగా వాహనాలను అడ్డుకున్న స్థానికులు**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంట్రాక్టర్**

**తీవ్ర వివాదస్పదంగా మారిన మట్టి తరలింపు**

**ఖాజీపేట - మేజర్‌న్యూస్**

ఖాజీపేట మండలంలో మట్టి తవ్వకాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. అనుమతుల సాకు చూపి నాగసానిపల్లి చెరువును గుల్ల చేస్తున్నారు. స్థానికుల వ్యతిరేకతను ఏమాత్రం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా పదుల మీటర్ల లోతు వరకు మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. సాగు, తాగునీటి బోర్లలో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. పంటలు ఎండిపోతున్నాయి. రాత్రింబవళ్ళు తిరుగుతున్న వాహనాల రోదనలు.. దుమ్మూదూలితో ప్రజలు జబ్బులబారిన పడుతున్నారు. అయినా కాంట్రాక్టర్లు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. తమ వాహనాలను అడ్డుకుంటున్నారని ప్రజలపైనే పోలీస్ కేసులు పెడుతున్నారు. దీంతో నాగసానిపల్లి చెరువు మట్టి తవ్వకాలు వివాదస్పదంగా మారింది. మిగతా 2పేజీలో

> అధికారులు స్పందించి మట్టి తరలింపు, అనుమతులు, నిబంధనలు, స్థానికుల అభ్యంతరాలు వంటివాటిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాల్సి ఉంది. లేకుంటే స్థానికులు తమ ఆందోళనను మరింత ఉధృతం చేసే అవకాశం కనిపిస్తోంది.

## మహిళల పైన దాడిచేసిన

# యువకుడు అరెస్ట్

**14 రోజులు రిమాండ్**

**కడప జైలుకు తరలింపు**


**డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని వీధిలో మద్యం మత్తులో అధిక స్పీడుగా వెళుతున్న వాహనాన్ని ఆపి చుట్టుపక్కల చిన్నపిల్లలు ఉన్నారని నిదానంగా వెళ్ళమని చెప్పినందుకు నన్నే ఆపుతారా అంటూ తి ట్లదండకముతోమహిళలని కించపరుస్తూ విచక్షణారహితంగా వారిపె దాడి చేసి గాయపరిచిన ముద్దాయి కుంభ గిరి గురు (22) అమ్మవారిశాల వీధి చెందిన ముద్దాయిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈకేసు విషయమై డిఎస్పీ రాజేంద్రప్రసాద్ మిగతా 2పేజీలో

## వద్దిరాలలో

# వడ గండ్ల వాన



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** మైలవరం మండలం వద్దిరాల గ్రామంలో వడగండ్ల వాన. పేరుకే ఎండాకాలం కానీ వద్దిరాలలో వానాకాలం చూపించింది అని ప్రజలు అంటుకుంటున్నారు. చింత చెట్టుకు చింతకాయలు టపా...టపా... అని రాలినట్లు చూస్తుండ గానే బజార్లలో నీళ్లు ఏరులై పారాయి. కనీ,వినీ,ఏరుగని వాన. ఈ వానకు పాత రేకుల షెడ్లు కూడా కూలిపోయాయి. రేపు కూడా వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు ఉంది.మీ ప్రాంతాలలో పిడుగులు పడే అవకాశం ఉంది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడేటప్పుడు, చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ, ప్రదేశాలలో ఉండరాదని, సురక్షితమైన భవనాలలో ఉండమని, ఆంధ్రప్రదేశ్ విపత్తుల సంస్థ మిగతా 4పేజీలో

# మా బ్యాలెన్స్ సంగతేంది?

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి కడప జిల్లా జడ్పీ అసక్తికరంగా మారుతోంది. తొమ్మిది నెలలుగా ఇన్‌ఛార్జి పాలనలో కొనసాగుతున్న జడ్పీ చైర్మన్ ఎన్నికకు 23న నోటిఫికేషన్ జారీ కానుంది. 27న ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీచేసింది. దీనికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, చైర్మన్ అభ్యర్థిగా వైసీపీ నుంచి బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ సభ్యుడు ముత్యాల రామగోవింద్ రెడ్డి పేరును ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ ఇప్పటికే ఖరారు చేశారు. ఈ మేరకు గత ఏడాది ఆగస్టులో తాడేపల్లి వైసీపీ పార్టీ ఆఫీస్‌లో వైఎస్ జగన్ జిల్లా ముఖ్య నేతలతో కలిసి జడ్పీటీసీ లతో భేటీ అయ్యారు. అయితే చైర్మన్ పదవికి మొదట్లో వైసీపీలో కొంత పోటీ కనిపించింది. ముగ్గురు జడ్పీటీసీలు ఈ పదవిని ఆశించారు. అదే క్రమంలో చాలా మంది జడ్పీటీసీలు టీడీపీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారన్న ప్రచారం సాగింది. దీంతో అధినేత జగన్ రంగంలోకి దిగి జడ్పీటీసీలతో నేరుగా సమావేశమై రామగోవింద్ రెడ్డిని చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించారు. ఆ నేపథ్యంలో చాలా మంది జడ్పీటీసీలు తమ ఆర్థిక ఇబ్బందులను అధినేత ఎదుట ఏకరువు పెట్టారు. దీంతో జడ్పీటీసీలకు రూ.20లక్షల మేర మొత్తాన్ని సర్దుబాటు చేయాలని నిర్ణయించి మొదటి విడతగా రూ.5లక్షలు అందజేసినట్లు జడ్పీ వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ఎన్నిక ఎప్పుడు జరిగినా ఎంపిక బాధ్యతను కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డికి జగన్ అప్పగించారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో రామగోవింద్ రెడ్డి ఎన్నికకు మార్గం సుగమం కానుందని అందరూ భావించారు. జడ్పీ చైర్మన్ ఎన్నికపై కూటమి పార్టీల నేతలు పెద్దగా అసక్తి చూపలేదు. ప్రస్తుతం జడ్పీటీసీలుగా కొనసాగుతున్న వారిలో టీడీపీలో క్రియాశీలకంగా ఉండే వారు ఎవరు లేరు. దీంతో ప్రస్తుత చైర్మన్ ఎన్నిక గురించి టీడీపీ ఏమాత్రం ఆలోచించడం లేదు. ఈ క్రమంలో ఈనెల 27న జరిగే చైర్మన్ ఎన్నిక వైసీపీకి లాంఛనమేననే నిర్ణయానికి వచ్చారు. అయితే ఆగస్టులో అధినేత వైయస్ జగన్ వద్ద ఒప్పందం మేరకు తమకు చెల్లిస్తామన్న మొత్తాల పరిస్థితి ఏమిటని ప్రస్తుతం వైసీపీ జడ్పీటీసీలు ప్రశ్నిస్తున్నారు. ఆమొత్తం చెల్లిస్తేనే తాము సమావేశానికి హాజరవుతామని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై వైసీపీ జడ్పీటీసీలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అధినేత వద్దనే మరోసారి తేల్చుకోవాలనే అందరూ ఏకాభిప్రాయంతో నిర్ణయానికి వచ్చారు. అయితే ఈనెల 23 రాత్రి లేదా 24న జడ్పీటీసీలను క్యాంపుకు తరలించాలని వైసీపీ అధిష్టానం నిర్ణయించింది. దీనికి సంబంధించిన ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని జడ్పీటీసీలకు ఆపార్టీ జిల్లా ముఖ్యనేతలు సూచించినట్లు సమాచారం. అయితే జడ్పీటీసీలు అయిష్టత వ్యక్తం చేస్తున్నారు. తమకు చెల్లించాల్సిన బ్యాలెన్స్ మొత్తం చెల్లించిన తరువాతే క్యాంపుకు హాజరవుతామని స్పష్టం చేస్తున్నారు. చాలా మంది జారుకునే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితులను చూస్తే వైసీపీ జడ్పీటీసీలు అందరూ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. అధిష్టానం దూతలు మాత్రం బ్యాలెన్స్ చెల్లిస్తారా? లేదా? అనేది స్పష్టం చేయకుండా మౌనంగా దాటవేత దోరణితో వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం జిల్లా రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

# అడ్డు అదుపు లేదు!

(మొదటి పేజీ తరువాయి)

ఖాజీపేట మండల పరిధిలోని నాగసానిపల్లి చెరువు నుంచి మైదుకూరు సమీపంలో నిర్మాణంలో ఉన్న నేషనల్ హైవే రహదారి పనులకు మట్టిని తరలిస్తున్నారు. రిత్విక్ సంస్థ ఈ నిర్మాణ పనులు చేపట్టింది. ఈ సంస్థకు నాగసానిపల్లి చెరువు నుంచి 2లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించుకునేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి ఉంది. దీన్ని అడ్డుపెట్టుకుని వందల టిప్పర్లతో రాత్రింబవళ్ళు మట్టి తరలింపు జరుగుతోంది. పెద్దపెద్ద హిటాచి, జేసీబీ వంటి భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలను చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2 మీటర్ల లోతుకు మించి మట్టి తవ్వరాదు. కానీ ఇక్కడ 18 మీటర్ల లోతు వరకు మట్టిని తవ్వుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పెద్దపెద్ద గుంతలతో చెరువును గుల్ల చేసి రూపురేఖలు మార్చివేశారు. దీనికి తోడు చెరువు కట్టల సమీపంలో, తూముల సమీపంలో ఈ తవ్వకాలు సాగిస్తున్నారు. ఫలితంగా చెరువు కట్టలు బలహీనపడి వర్షకాలంలో తెగిపోయే ప్రమాదం వుంది. ఈ చెరువు కింద నాగసానిపల్లి ఎస్టీ సుగాలి తాండకు చెందిన 100 నుంచి 150 ఎకరాలు ఆయకట్టు ఉంది. ప్రస్తుతం ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయి. వీటి సాగుకు బోర్లే ఆధారం. ప్రస్తుతం చెరువులో ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు చేస్తుండటంతో ఆ ప్రభావం వ్యవసాయ బోర్లపై పడింది. భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. ఫలితంగా బోర్లు డ్రై అవుతున్నాయి. బోర్ల నుంచి చుక్కనీరు రావడం లేదు. దీంతో సాగునీరు లేక పంటలు ఎండుదశకు చేరుకుంటున్నాయి. పండ్లతోటలు వాడిపోతున్నాయి. మరోవైపు రాత్రింబవళ్ళు వందల టిప్పర్లతో మట్టిని తరలిస్తుండటంతో సుగాలి తాండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వాహనాలు తిరుగుతుండటంతో దుమ్ముదూళితో జబ్బుల బారిన పడుతున్నారు. ఈ సమస్యతో గ్రామంలోని కొంత మంది ఇళ్ళు ఖాళీ చేసి వెళ్ళిపోయినట్లు స్థానికులు ఆరోపి



స్తున్నారు. ఇంత జరుగుతున్నా కాంట్రాక్టర్లు, అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు.

**వాహనాలను అడ్డుకున్న స్థానికులు..**

మట్టిని తరలిస్తున్న వాహనాలను ఐదు రోజులుగా స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. రహదారికి అడ్డంగా మట్టిపోసి దానిపై కుర్చుని గ్రామస్థులు నిరసన తెలుపుతున్నారు. దీంతో మట్టి తరలింపునకు బ్రేక్‌పడింది. అయితే కాంట్రాక్టర్లు ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. తమకు అనుమతులు ఉన్నా మట్టి రవాణాను అడ్డుకున్నారని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి స్థానికులను స్టేషన్‌కు రావాలని ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి తరలింపు, అనుమతులు, నిబంధనలు, స్థానికుల అభ్యంతరాలు వంటివాటిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాల్సి ఉంది. లేకుంటే స్థానికులు తమ ఆందోళనను మరింత ఉధృతం చేసే అవకాశం కనిపిస్తోంది.

# హత్య సినిమాపై సునీల్ ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)

సినిమా డైరెక్టర్, నిర్మాత, రైటర్‌తో పాటు మరికొందరిపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. పవన్ కుమార్ అనే వ్యక్తి వైఎస్సార్సీపీ వాట్సప్ గ్రూపులో హత్య సినిమాకు సంబంధించిన సన్నివేశాలు వైరల్ చేస్తున్నాడని సునీల్ ఫిర్యాదులో తెలిపారు. తన ఇంటి వద్ద పలువురు అనుమానాస్పదంగా తిరుగుతున్నారని పేర్కొన్నారు. దీంతో పోలీసులు బీఎన్ఎస్, ఐటీ యాక్టు 67 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. తనకు ప్రాణహాని ఉందని సునీల్ యాదవ్ రెండు రోజుల క్రితం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

## ఇంటాక్ జాతీయ గవర్నింగ్

# కౌన్సిల్‌సభ్యునిగా చిన్నపరెడ్డి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతీయ జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యునిగా కడప ఇంటాక్ చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నప రెడ్డి ఎన్నికయ్యారు. ఈనెల 21న న్యూఢిల్లీలోని లోది ఎస్టేట్‌లో ఓట్ల లెక్కింపు జరిగింది. ఇందులో చిన్నపరెడ్డికి మంచి మెజార్టీ లభించడంతో ఆయనను ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఇదే ఎన్నికల్లో ఇంటాక్‌కు జాతీయ చైర్మన్‌గా కడప చాప్టర్ బలపరిచిన మహారాష్ట్ర నాగపూర్‌కు చెందిన అశోక్‌సింగ్ ఠాకూర్ ఇంటాక్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ రెండు పదవులకు నూతన అభ్యర్థులు ఎంపిక కావడం ఇదే ప్రథమం. విభజన అనంతరం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి జాతీయ గవర్నింగ్ కౌన్సిల్‌కు తెలుగు వ్యక్తి సభ్యుడిగా ఎన్నిక కావడం కూడా ఇదే తొలిసారి కావడం విశేషం.

# సీనియర్ అసిస్టెంట్ వెంకట సిద్ధార్థ బదిలీ

## తాసిల్దార్ శివరాం రెడ్డి



**కమలాపురం. మేజర్‌న్యూస్:** తహసీల్దార్ కార్యాలయం నందు టైపిస్ట్ గా పని చేస్తున్న వెంకట సిద్దార్థ్ బదిలీపై వెళ్లారు ఈ సందర్భంగా తాసిల్దార్ శివరాం రెడ్డి మాట్లాడుతూ వెంకట సిద్ధార్థ కమలాపురం తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్నారని ప్రమోషన్ పై మైదుకూరు మండలం కు సీనియర్ అసిస్టెంట్ గా బదిలీ పై వెళుతునారన్నారు నిబద్ధత తో పనిచేశారన్నారు ఈయన మరిన్ని పదోన్నతులు పొందాలన్నారు సందర్భంగా ఆయనకు తహసీల్దార్ సమక్షంలో కార్యాలయ సిబ్బంది సన్మానం చేశారు.

# మహిళల పైన దాడిచేసిన యువకుడు అరెస్ట్ ..!

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షణలో, పట్టణ సీఐరాజ గోపాల్ , బద్వేల్ అర్బన్ పోలిసు స్టేషన్ నందు బద్వేల్ అర్బన్ పోలీసు స్టేషన్ ఎస్సై సత్యనారాయణ మరియు సిబ్బంది తో కలసి 19.03.2025 వతేదీ బద్వేల్ టౌన్ లోని ఎగువ బ్రాహ్మణ వీధిలోని మహిళల పైన దాడి చేసి గాయపరిచిన బద్వేల్ టౌన్ అమ్మవారి శాల వీధికి చెందిన కుంభగిరి గురు తరుణ్ అను వ్యక్తిని ఈ రోజు అరెస్టు చేసి కోర్టు నందు హాజరపరచగా సదరు ముద్దాయికి 14 రోజులు రిమాండ్ విధించారనీ వారు తెలిపారు. అనంతరం ముద్దాయిని కడప సెంటర్ జైలుకి పోలీస్ సిబ్బంది తరలించారు.

## చింతకుంటలో

# చెట్టుపై పడిన పిడుగు

**ముద్దనూరు, మేజర్‌న్యూస్:**

ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రా మంలో చెట్టు పైన పిడుగు పడింది. శనివారం సాయం కాలం అకస్మాత్తు గా ఉరుములు, మెరుపులులతో వర్షం వచ్చింది. ఈ సమయంలో ఇక్కడి చెట్టు పైన పిడుగు పడింది. ఈ విషయమై తాసిల్దార్ వరద కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో శని వారం సాయంకాలం నాలుగు గంటల సమయంలో చెట్టు మీద పిడుగు పడిందని అయితే ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు.

# ఉద్యోగుల బకాయిలు చెల్లించినందులకు కృతజ్ఞతలు

## ఏపియన్‌జి జివో జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్




**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలను కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు 1100 వందల కోట్ల రూపాయిలను గత జనవరిలో చెల్లించారు. నేటి నుంచి సుమారు 6200 కోట్ల రూపాయలు బకాయిలు జి పి ఎఫ్, ఏపీజియల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తునందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ బకాయులు విడుదలకు కృషి చేసిన ఏపీ యన్ జి జి వో రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్ కు ధన్యవాదాలు తెలియ జేసిన జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, గత ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యయలకు, పెన్షనర్లకు దాదాపు 25 వేల కోట్లు బకాయలు ఉండడంతో, కూటమి ప్రభుత్వం దశలవారిగా ఇస్తునందులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ముఖ్యమంత్రి వర్యులు ఉద్యోగులకు ఐ ఆర్ 29 శాతం, డి ఏ బకాయులు విడుదల చేయాలనీ కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు, తిమ్మా రెడ్డి, శ్రీనివాసులు, నిత్యపూజయ్య,,సిటీ నాయకులు నాగార్జున, శ్రేనివాసన్,పద్మనాభం, రాయచోటి తాలూకా నాయకులు డి వెంకటేశ్వర్ రెడ్డి,సి శ్రీనివాసులు,ఆర్ జయచంద్ర, బి. దేవేంద్ర, పి రాజ పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్



**కడప, మేజర్‌న్యూస్:** చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కడప జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జి.శ్రీదేవి సూచనల మేరకు సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఎస్.బాబా ఫక్రుద్దీన్‌లు కడప కోర్టు కాంపౌండ్‌లో గల న్యాయ సేవా సదన్ నందు "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు, ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లు శ్రీమతి ఎమ్ శాంత, ఎం.వినయ్ కుమార్ మరియు శ్రీమతి ఎం చంద్రకాంతమ్మ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్లు పి.మనోహర్, ఎం సౌజన్య, ఎన్. నీలకంఠేశ్వర రెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఏఎస్.రవితేజ, పి. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్ కేసులలో పరిహారము చెల్లింపులపై డిస్టిక్ లెవెల్ అధికారుల సమావేశం



**కడప, మేజర్‌న్యూస్ :** చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.శ్రీదేవి, కడప జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఎస్.బాబా ఫక్రుద్దీన్ కోర్టు కాంపౌండ్‌లో గల న్యాయ సేవా సదన్ నందు "హిట్ అండ్ రన్ కేసులలో పరిహారము చెల్లింపు మొదలగు అంశాలపై డిస్టిక్ లెవెల్ అధికారుల మానిటరింగ్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కడప డిస్టిక్ రెవెన్యూ అధికారి, కడప రెవెన్యూ డివిజనల్ అధికారి, రాయచోటి సర్కిల్ ఇన్స్పెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కలెక్టరేట్ రాయచోటి మొదలగువారు పాల్గొన్నారు.

# జలమే జగత్ మూలం

### ప్రపంచ నీటి దినోత్సవం






**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** జలమే జగత్ మూలం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, అధ్యక్షులు జి. శ్రీదేవి, సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్‌లు న్యాయ సేవా సదన్ కడప నందు "ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాటాడుతూ మార్చి 22న ప్రపంచ జల దినోత్సవంగా నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ప్రపంచ నీటి దినోత్సవాన్ని అంతర్జాతీయంగా పాటించాలన్న ఆలోచన, 'పర్యావరణం, ప్రగతి' అనే అంశంపై బ్రెజిల్‌లోని రియో డి జనీరియో వేదికగా 1992లో జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశంలో రూపుదిద్దుకుంది. ఇందులో భాగంగా ఏటా మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవంగా పాటిస్తున్నారు. ఈ ఏడాది "ఎవరినీ వదిలిపెట్టను" నినాదాన్ని ఐరాస ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా 2030 నాటికి ప్రతీ ఒక్కరికీ పరిశుభ్రమైన నీటిని అందజేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇక, అంతరిక్షం నుంచి చూస్తే భూమి నీలి రంగులో కనిపించడానికి కారణం నీరు. భూమిపై 75 శాతం వరకూ నీటి వనరులు ఉన్నాయి. భూగోళం మీద నీటి వనరులలో 99 శాతం ఉప్పు నీరే. ఇందులో 97 శాతం సముద్రాల్లో ఉండగా, మిగితాది నదులు, చెరువుల్లో ఉంది. తాగడానికి ఉపయోగపడే జలాలు కేవలం 1 శాతం మాత్రమే ఉన్నాయి. అందులో 0.86 శాతం చెరువులు, 0.02 శాతం నదుల్లో, మిగితా 0.12 శాతం భూగర్భ జలాలు. అంటే ప్రపంచ వ్యాప్తంగా కేవలం 0.3 శాతం ఉపయోగపడే నీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ వనరులే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 700 కోట్ల మంది దాహాన్ని, ఇతర అవసరాలను తీరుస్తున్నాయి. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలునది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీతీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరులతోనే ముడిపడి ఉంది. జీవం నీటితో మొదలైంది. ప్రకృతి నీటితోనే నడుస్తోంది. అభివృద్ధి జరగాలంటే నీటి వనరులు కావాలి. జీవవైవిధ్య రక్షణ, జీవం నీటితోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా ఈరోజు జరుగుతున్నదేంటి? నీటిని వృధా చేస్తూ కలుషితం చేసి విషతుల్యంగా మార్చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే, ఉన్న నీటిని వృధాగా నేల పాలుచేస్తున్నాం. నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేసి తాగడానికి వీల్లేని విధంగా తయారుచేస్తున్నాం. 2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన జలం ఉండనే ఉండదని, జనం స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు పులుముకుంటారని, కెమికల్ బాత్ చేస్తారని, సరిహద్దుల్లో ఉండాల్సిన సైన్యం నీటి వనరుల చుట్టు కాపలా ఉంటుందని, తలంటు కోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు. నీటిని వృధా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకం. నీటిని కాపాడాలి, ప్రతి నీటి బొట్టూ విలువైందే. భూగోళంలో కేవలం 0.3 శాతం మాత్రమే శుద్ధనీటి వన రులు ఉన్నాయి. ఇప్పటికే చాలా భాగం కలుషితమయ్యాయి. పూర్తిగా కలుషితమైతే పరిస్థితేంటి? రాబోయే తరాలకు మనం ఇచ్చేదేంటి? సామాజిక ఆర్థికవృద్ధి ఎక్కువగా నీటిపైనే ఆధారపడి ఉంటుంది. త్రాగునీరు మానవ ఆరోగ్యానికి, శ్రేయస్సుకు చాలా అవసరం, పోషకాహారం, గాలి, మానవ జాతికి ప్రాథమిక జీవనోపాధిని అందిస్తుంది, ఇవి లేకుండా మనిషి జీవించడం అసాధ్యం. మంచినీటి విషయానికి వస్తే, గ్రహం మొత్తం వైశాల్యంలో కొద్ది భాగం మాత్రమే మానవ ఉపయోగానికి అనుకూలంగా ఉంటుంది. జీవం నీటితో మొదలైంది. ప్రకృతి నీటితోనే నడుస్తోంది. అభివృద్ధి జరగాలంటే నీటి వనరులు కావాలి. జీవవైవిధ్య రక్షణ, జీవం నీటితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఈ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్ హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పి.మనోహర్, పి ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటరీలు, న్యాయవాదులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈ కెవైసీ గడవుని పెంచండి

### తెదేపా కడప పార్లమెంట్ ప్రధానకార్యదర్శి జెండాల మహబూబ్ బాషా



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** రేషన్ కార్డు దారులు ఈ కెవైసి చేయించుకోవడానికి గడువుని మరింత పెంచాలని తెదేపా కడప పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి , ఖాజీపేట తెదేపా నాయకులు జెండాల మహబూబ్ బాషా కోరారు. శనివారం నాడు విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈ కేవైసి చేయాలని నిర్ణయించిందనీ బోగస్ కార్డుదారుల ఏరివేతకు ఈ మంచి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామనీ కానీ ఈ కేవైసీ చేయించుకోవడానికి మార్చి 31వ తేదేవరకు గడువు ఇచ్చిందనీ కానీ ప్రస్తుత పరీక్షల కాలంలో కొందరు విద్యార్థులు హాస్టల్ లో వుండి పరీక్షలు వ్రాస్తున్నారు మరి కొందరు ఇంజినీరింగ్ విద్యార్థులు హాస్టల్ లో వుండి తరగతులకు హాజరు అవుతున్నారు కనుక రేషన్ కార్డులలో ఉన్న సభ్యులందరూ తమ ఆధార్ కార్డులు తీసుకెళ్ళి రేషన్ డీలర్ల వద్ద వ్యక్తిగతంగా హాజరుకావటానికి ఇబ్బందిగా ఉంది అన్న విషయాన్ని గుర్తించి, పరిశీలించి ప్రతి ఒక్కరూ ఈకెవైసి తప్పకుండా చేయించుకోవాలి అంటే గడువు ఏప్రిల్ 30 వరకు పెంచినచో ప్రతి ఒక్కరూ అవకాశం సద్వినియోగం చేసుకుంటారని రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు శ్రీ అనగాని సత్య ప్రసాద్ గారికి, పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ లని అభ్యర్థిస్తున్నాను అని తెలిపారు.

# ఆ ముగ్గురు విప్లవానికి నిలువుటద్దం

### భగత్ సింగ్.. రాజ్ గురు.. సుఖదేవ్‌ల వర్ధంతి.. – విప్లవ వీరుల త్యాగాల ను స్మరించుకుందాం.



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** 1931 మార్చి 23న భారత స్వాతంత్ర విప్లవకారులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసిన సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకుంటూ వివరాల్లోకి వెళ్దాం. బ్రిటిష్ దుర్మార్గపు పాలనలో చిక్కుకున్న భారతదేశానికి విముక్తి కలిగించేలా దేశ ప్రజల్లో విప్లవ స్ఫూర్తిని నింపి. భారత స్వాతంత్రోద్యమాన్ని మరో మెట్టు ఎక్కించారు. మన స్వాతంత్ర్యం మన చేతుల్లోనే ఉందని భావించిన ఆ ముగ్గురు బ్రిటిష్ అధికారులపై తిరగబడ్డారు. ఆ ముగ్గురిలో దేశ ప్రజల్లో పోరాట స్ఫూర్తిగా రగిలించే శక్తిని గ్రహించిన అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆ పోరాటాన్ని అణిచివేసే ప్రయత్నం చేసింది. స్వాతంత్రోద్యమ తీవ్రవాదులు గా పేర్కొంటూ ముగ్గురిని ఒకేసారి ఉరి తీసింది బ్రిటిష్ ప్రభుత్వం. 1931 మార్చి 23న భారత స్వాతంత్ర విప్లవకారులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసింది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో అత్యంత సంచలనంగా మారిన ఈ ఘటనలో బ్రిటిష్ అధికారుల రాక్షసత్వం ఈ ముగ్గురిని ఉరి తీయడంతోనే ఆగిపోలేదు. ఉరి అనంతరం ఈ ముగ్గురి మృతదేహాలను ముక్కలు ముక్కలుగా నరికి సంచుల్లో కుక్కి కాల్చి బూడిద చేయాలని ప్రయత్నించారు. 1928లో బ్రిటిష్ పోలీస్ అధికారి శాండర్స్‌ను హత్య చేసిన ఘటనలో భగత్ సింగ్ ను అరెస్ట్ చేసిన బ్రిటిష్ అధికారులు ఆ ఘటనతో పాటు. ఉద్యమ సమయంలో పలు నేరాల్లో దోషులుగా తినన శివరాం రాజ్ గురు, సుఖ దేవ్ టాపర్‌లకు జైలు శిక్ష విధించింది. అయితే. దేశ స్వాతంత్రం కోసం పోరాడుతున్న వీరి అరెస్టులు దేశ ప్రజల్లో ఆగ్రహ అద్వాలను రేకెత్తించడంతోపాటు బ్రిటిష్ ప్రభుత్వం పై తీవ్ర ఒత్తిడి కూడా వచ్చింది.. ముగ్గురు విప్లవకారులను అరెస్టు చేసిన స్వాతంత్ర పోరాటం ఆగలేదు సరి కదా.. బ్రిటిష్ పాలకుల పై ప్రజలు తిరగబడటం ప్రారంభించారు.. ప్రజల్లో భయం కలిగించేలా భగత్ సింగ్ రాజ్ గురు ,, సుఖ దేవ్‌లను ఉరితీయాలని అప్పటి బ్రిటిష్ రాజ్ ప్రభుత్వం భావించింది.. దీనితో 19 31 మార్చి 24న లాహోర్ జైల్లో వీరిని ఉరి తీసేందుకు ఏర్పాటు చేయగా అప్పటికే దేశ ప్రజల్లో నెలకొన్న ఆగ్రహాన్ని అంచనా వేసిన బ్రిటిష్ ప్రభుత్వం. పగటిపూట ముగ్గురు విప్లవ కారులను పగటిపూట ఉరి తీసే సాహసం చేయలేకపోయింది.. అయితే దేశ ప్రజలంతా నిద్రిస్తున్న సమయంలో గుట్టుచప్పుడు కాకుండా అనుకున్న సమయం కంటే ఒకరోజు ముందే అంటే 1931 మార్చి 23న రాత్రి 7:30 గంటలకు ఈ ముగ్గురిని ఉరి తీసింది బ్రిటిష్ ప్రభుత్వం.. అయితే ఉరి విషయం తెలిస్తే దేశ ప్రజల్లో మరింత ఆగ్రహ జ్వాలలు రేకెత్తించి, బ్రిటిష్ పాలనపై వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని భయపడిన అప్పటి అధికారులు తెల్లవారిలోపే ముగ్గురి మృతదేహాలను మాయం చేయాలని భావించారు,, ఈ ముగ్గురి మృతదేహాలను బ్రిటిష్ అధికారులు అత్యంత భాషావికంగా ముక్కలు ముక్కలుగా నరికి సంచుల్లో నింపి రాత్రికి రాత్రే ఖననం చేయాలని ఏర్పాటు చేశారు. అయితే జైలు నుంచి మృతదేహాలు కుక్కిన సంచులను తరలించేందుకు చాలా సమయం పట్టింది దీంతో మార్చి 24 తెల్లవారుజామున లాహోర్ సమీపంలోని సట్లెజ్ నదీతీరంలో కసూర్ గ్రామ సమీపంలో ముగ్గురి అంత్యక్రియలు నిర్వహించడానికి ఏర్పాటు చేశారు. మార్చి 24 తెల్లవారుజామున చీకటిలో ఈ విప్లవకారుల మృతదేహాల భాగాలను చితిపై పేర్చి వారి వారి సాంప్రదాయ పద్ధతుల్లో అంత్యక్రియలు నిర్వహిస్తుండగా... సమీప గ్రామ ప్రజలు ఆ చితి మంటలను గమనించి అక్కడికి చేరుకున్నారు. ప్రజలు అక్కడికి వస్తే తమ గతి ఏమవునో అని భావించిన బ్రిటిష్ అధికారులు. చితిపై కాలుతున్న మృతదేహాలను నదిలో విసిరేసి అక్కడి నుంచి పారిపోయారు మూడు చితుల ఆనవాలను చూసి అవి భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ దేవ్ లుగా నిర్ధారించుకున్న గ్రామస్తులు. నదిలో పడవేసిన మృతదేహాల భాగాలను తిరిగి చితి పైపేర్చి అంత్యక్రియలు పూర్తి చేశారు ఇక మార్చి 24 ఉదయానికి ఈ విషయం దేశవ్యాప్తంగా సంచలనంగా మారగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశ ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేషాలు రేకెత్తించింది. ఇలా మన భరతమాత ముద్దు బిడ్డలను మనకు దూరం చేసిన బ్రిటిష్ పాలకుల గతి ఎలా ముగిసిందో మనకు తెలిసిన విషయమే.

## బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు ఇవ్వాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్, పార్వతి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు ఇచ్చేలా, వాటి ప్రయోజనాలను అర్థమయ్యేలా తల్లులకు తెలియజేయాలని సూపర్వైజర్ భారతి, వెంకటసుబ్బమ్మ, అంగన్వాడీ టీచర్లకు తెలియజేశారు. శనివారం పట్టణంలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వెలుగు కార్యాలయ సభ భవనంలో అంగన్వాడీ టీచర్లకు పోషకాహార పోషణ్-2.0 పై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూక్ష్మ, స్థూల పోషకాహారాలు ప్రాధాన్యత, పోషకాహారం లోపం వచ్చినప్పుడు వాటి నుంచి ఎలా బయటపడాలి అని దానిపైన తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. అలాగే పిల్లలకు పోషకాహారం. , సమతుల్య ఆహారం, ఆహారంలో వైవిధ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్యం తదితర వాటి గురించి వివరించామన్నారు. కార్యక్ర మంలో అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు : ఎస్సై




**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి వ్యాపారస్తులు రోడ్డుకు అడ్డంగా దుకాణాలు పెట్టి వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగడంతో వాటిని మైదుకూరు ఎస్సై చిరంజీవి పోలీసులు తొలగించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించేలా దుకాణాలు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని హెచ్చరించారు. పట్టణంలోని నాలుగు రోడ్లు వెంబడి రోడ్డు కు ఆడ్డంగా ఉన్న దుకాణాలను ఖాళీ చేయించారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

### సీఐ, రోషన్, ఎస్ ఐ, ప్రతాపరెడ్డి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని సిఐ రోషన్ తెలిపారు శనివారం సాయంత్రం స్థానిక క్రాస్ రోడ్డు నందు ప్రమాదాలు నివారించాలి రోడ్డు భద్రతను పాటించాలి అని సిఐ రోషన్,ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తో కలిసి ఆటో డ్రైవర్లకు మరియు బైక్ రైడర్లతో మీటింగ్ ఏర్పాటు చేసి, రోడ్డు భద్రత పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు . హెల్మెట్ ధరించాలని తెలిపారు ఎక్కువ ప్రమాదాలు బైకుల వెళ్ళినప్పుడు జరుగుతున్నాయని ఇందులో అధికంగా మరణాలు సంభవిస్తున్నాయన్నారు అందుకు కారణం ఎలిమెంట్ ధరించకపోవడమేనని హెల్మెట్ ధరిస్తే చిన్న కాయలతో బయటపడవచ్చు అన్నారు మనం ఎంత జాగ్రత్తగా వెళ్ళినా ఇతరులు అదే జాగ్రత్తగా రారని ద్విచక్ర వాహనం వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు ప్రమాదంలో ఏదయినా జరగనిది జరిగితే మొదటగా బాధపడేది మీ కుటుంబ సభ్యులే అని మీ తల్లిదండ్రులను భార్య పిల్లలను దృష్టిలో పెట్టుకొని హెల్మెట్ ధరించాలని వారికి సూచించారు అదేవిధంగా ఆటో డ్రైవర్లు మద్యం తాగి ఆటో నడపరాదన్నారు మీ తోటి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానం చేర్చేందుకు ఆటో నడపాలని డ్రైవర్ పక్కలో ప్రయాణికులు లేకుండా చూసుకోవాలని తెలిపారు ఆటోలను అడ్డదిడ్డంగా ఉంచరాదని ఒక క్రమ పద్ధతిలో ఆటోలు ఉంచుకోవాలన్నారు ప్రస్తుతం ఆటో డ్రైవర్లు బస్సులకు అడ్డంగా పోతున్నారని ఇది మంచి పద్ధతి కాదని అలా ఎవరైనా చేసినట్లు గమనిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా ప్రతి ఒక్కరూ వెహికల్ రికార్డ్సను డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలని తెలిపారు.

## రహదారి సమీపంలోని తాత్కాలిక ఆక్రమణలు స్వచ్ఛంధ తొలగించండి..!

### పట్టణ సుందరీకరణకు చేయూతనివ్వండి.. మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పురపాలక సంఘములోని వ్యాపారస్తులు రహదారి సమీపం తాత్కాలికంగా ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి స్వచ్ఛందంగాతో తొలగించాలంటు సిద్ధవటం రోడ్డులో గల వ్యాపారులతో పురపాలక కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణ సుందరీకరణలో భాగంగా షాప్‌లకు ముందుభాగంలో డ్రమ్ములు, పాత పట్టలు కట్టడం, తడికలు, పాత రేకులు ముందుకు పెట్టీ పట్టణ సుందరీకరణ దెబ్బ తీయరాదుఅని అదేవిధంగాషాప్ ల ముందు తోపుడు బండ్లు పెట్టీ ట్రాఫిక్ కు అంతరాయం కలిగించరాదన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలలో భాగంగా షాపులకు ముందు భాగంలో రోడ్డుమీదికి వచ్చే విధంగా ప్రకటన బోర్డులు, షాప్ పేర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయరాదన్నారు.చెత్త ఎట్టి పరిస్థితుల్లో బయట వేయరాదని కేటాయించిన చెత్త సేకరణ వాహనాల్లోని వేయాలని సూచించారు. పట్టణ సుందరీకరణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.సింగల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.పురపాలక సంఘానికి చెందిన పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో కమీషనర్ తో పాటు పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.




## నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదు

### ఎస్.ఐ. వెంకటరమణ



**రాజుపాళెం, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం చేయకూడదని రాజుపాళెం ఎస్ఐకె. వెంకటరమణ వాహనదారులకు సూచించారు. శనివారం మండల కేంద్రమైన రాజుపాళెం వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు గ్రామాల నుండి పొద్దుటూరు పట్టణానికి వివిధపనులు నిమిత్తం వెళ్లే వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు అతివేగం ప్రమాదకరమని సూచిక బోర్డులను గమనించాలన్నారు మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ఎక్కువ రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారు అన్నారు రోడ్డు నియమ నిబంధనలు పాటిసే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు జరుగుతాయో ఒకసారి వాహనదారులు ఆలోచించాలన్నారు అలాగే సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు దీనిపై అవగాహన కలిగి ఉంటే సైబర్ నేరాలకు గురి కాకుండా ఉంటామన్నారు

## హెల్మెట్లను ధరించాలని అవగాహన



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు, ఎట్టి పరిస్థితుల్లోనూ తలకు హెల్మెట్‌ను ధరించడం మరువద్దని ముద్దనూరు సిఐ దస్తగిరి అవగాహనను కల్పించారు. ఏవైనా ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాల నుంచి తమను తాను రక్షించుకునేందుకు తలకు హెల్మెట్లను కచ్చితంగా ధరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకుండా ఖచ్చితంగా హెల్మెట్లను ధరించడం ప్రజలు మరువద్దని వివరించడం జరిగింది.

## విద్యుత్ సదుపాయం లేక ఇబ్బంది పడుతున్న దిగువపట్నం ప్రజలు

**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని దిగువపట్నం కాలనీలో ఉన్న ఆరవ వీధిలో విద్యుత్ సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దాదాపుగా 12సంవత్సరాల నుండి ఆ వీధికి కరెంటు లేదు. వీధిలైట్లు ఉన్న వాటికి విద్యుత్ సదుపాయం లేదు.ప్రభుత్వాలు మారిన ఆ వీధి స్థితిగతి మాత్రం మారటం లేదు. ఎన్నోసార్లు విద్యుత్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోనే నాధుడే లేరు. విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి అంటే కనీసం 100 అడుగుల పైనే ఉంటుంది. దూరం కాబట్టి విద్యుత్ వైర్లు గాలివానకు ఊగుతూ విద్యుత్ అంతరాయం జరుగుతుంది.చిన్నపిల్లలు ఉండటం వలన రాత్రి వేళలో విషసర్పాలు ఎక్కడ వస్తాయోనని ఆ కాలనీవాసుల భయాందోళనకు గురవుతున్నారు.ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాతనైన మా వీధికి విద్యుత్ వస్తుందని ఆ వీధి ప్రజలు అనుకుంటున్నారు. దయచేసి ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఆ వీధికి విద్యుత్ సదుపాయం వచ్చే విధంగా చూడాలని ఆ వీధి వాసుల మనవి.

## వద్దిరాలలో వడ గండ్ల వాన

(మొదటి పేజీ తరువాయి)



సెల్‌ఫోన్‌లకు కూడా మెసేజులు వస్తున్నాయి. కాబట్టి అన్ని ప్రాంతాల్లో ఉండే ప్రజలు కొంచెం అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ వాళ్ళు చెప్తున్నారు.

## హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమం



**చాపాడు మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారణ సాధ్యమని చాపాడు ఎస్ ఐ చిన్న పెద్దయ్య పేర్కొన్నారు.శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర గల ఆంజినేయ స్వామిగుడి దగ్గర హెల్మెంట్ లేకుండా బైక్ నడుపుతున్న వారిని ఆపి హెల్మెంట్ వాడకం వలన లాభాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. మానవ తప్పిదాల వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పరిమితికి మించివేగం, మద్యంసేవించి వాహనం నడపడం వల్ల సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సూచించారు.

## చింతకొమ్మదిన్నె ఎంఈఓ వెంకటరామిరెడ్డి సస్పెండ్

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండల విద్యాశా ఖ అధికారి (1)ఉండేలా వెంకట్రామి రెడ్డి సస్పెండ్ అయినట్టు ఆర్ జె డి ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే ఇటీవల సోషల్ మీడియాలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పైన, విద్యాశాఖ వ్యవస్థ మీద ప్రభుత్వం మీద వ్యతిరేకంగా పోస్ట్ చేశారనే కారణంగా విచారణ చేసి చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు.

# స్వయంభు నరసింహా స్వామికి ప్రత్యేక పూజలు





బద్వేల్ మేజర్ న్యూస్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం వల్లేర వారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ఫాల్గుణ మాసం ఆరంభంతో నాల్గవ శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు ఆలయ పురోహితులు అనంతరం పలు రకాల పూలతో నరసింహ స్వామిని ప్రత్యేక అలంకారంలో భక్తులు దర్శించుకున్నారు. తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ శనివారం అమావాస్య శ్రీ క్రోధినామ సంవత్సరం చివరి రోజుతో సంవత్సరం అంతా పడిన అష్ట కష్టాలను,బాధలను తొలగించుకొని నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతు, సందర్భంగా, కనీసం ఈ సంవత్సరం అయినా మంచిగా కలిసి వచ్చి ఆనందంగా కోరిన కోర్కెల నెరవేరే విధంగా స్వామివారికి పూజాకార్యక్రమం నిర్వహిస్తున్న శుభ సందర్భంగా స్వామి వారు శివకేశవ అవతారంలో దర్శనం ఇస్తారు ఈశ్వరునికి ప్రీతికరమైన విభూది తీ స్వామి వారికి ప్రత్యేక అభిషేకం తదనంతరం విభూతి అర్చన కలదు,ఈ పూజ కార్యక్రమంలో పాల్గొనదల్చిన భక్తులు ఉదయం 5:30 గంటలు చేరుకోవాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు, శివ కేశవులు దర్శించుకోవడం వలన పూర్వజన్మ పాపకర్మలు అలాగే జన్మజన్మాంతరల అదృష్టాలు కూడా మనతో ఉంటాయి అని, అమావాస్య రోజున స్వామి వారిని దర్శించుకోవడం వలన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు,చీడ పీడ గ్రహ దోషాలు కూడా తొలగిపోతాయి,తదుపరి స్వామివారికి ఉపయోగించినటువంటి విభూదిని భక్తులకు పంపిణీ చేశారు. ఈ విభూది వాడటం వలన శివకేశవులు స్వామి అమ్మవారు ఒకే చోట ఉండి శాంతి మూర్తుల ఉన్నందుకు ఎంతో శక్తి కలిగి ఉంటారు కనుక ఈ కలయికతో ఉన్న వారికి విభూదితో అర్చన చేసిన ప్రసాదమును వాడటం వలన మనలో ఉన్న బాధలను తొలగించి మనశ్శాంతిని ప్రశాంతతను కలిగిస్తుందని నమ్మకం, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అన్నదాన కైంకర్యం నిర్వహించిన వారు వల్లెరవారి పల్లె గ్రామానికి చెందిన బెల్లం ఓబుల్ రెడ్డి ధర్మపత్ని సుధామణి కార్యక్రమంలో ప్రముఖులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పియంఏవై యన్‌టీఆర్ ప్రభుత్వ గృహాలు మంజూరు చేయాలి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ :నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికి పి.యం.ఏ.వై యన్.టీ.ఆర్ ప్రభుత్వ గృహాలు మంజూరు చేయాలని యస్సి ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు కడప జిల్లా గృహా నిర్మాణ సంస్థ కార్పొరేషన్ మేనేజర్ తులసి రామ్‌కి వినతిపత్రం అందచేశారు.అనంతరం మేకల ఆంజనేయులు మాట్లాడుతూ కొంతమంది ఉచిత గృహాలకు అర్హత ఉండి కూడా ఆధార్ సీడింగ్ లో జరిగిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా గత ప్రభుత్వంలో ఇండ్లు రాకున్న వచ్చినట్లు ఆన్లైన్‌లో నమోదు కావడంతో లబ్ధిదారులు నష్టపోతున్నారని తక్షణమే ఆన్లైన్లో జరిగిన తప్పులు సరిదిద్ది అర్హులందరికీ ఉచిత ఇండ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యంఆర్‌పియస్ నాయకులు కారపాకుల రాజశేఖర్, ఓబన్న పాల్గొన్నారు.

## ఆర్ టి పి పి ఫ్లయాష్‌ను రవాణా చేసే వాహనాలపై చర్యలు తీసుకోవాలి



యర్రగుంట్ల మేజర్న్యూస్ మండల పరిధిలోని కలమల్ల గ్రామ పంచాయితీ నందు ఉన్న డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుండి వెలువడే బూడిదను అధిక లోడుతో రవాణా చేయుచున్న వాహనములు, ట్యాంకర్లు, ట్రిప్పర్లు, ట్రాక్టర్లు ప్రతి రోజు కొన్ని వందలకు పైగా వాహనములు బూడిదను, సిమెంట్, బ్రిక్స్ నేషనల్ హైవే పనుల కొరకు బూడిదను రవాణా చేస్తూ వాహనముల యాజమానులు జీవనం సాగిస్తున్నారు. దాని ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయి. వారి లాభాల పెరుగుదల కొరకు అభం శుభం తెలియని రాయలసీమ థర్మల్ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల ప్రజలు, కల్లమల్ల, మేకల బాలాయపల్లె, గోపులాపురం, చిన్నదండలూరు, ఇండ్ల సిద్ధయపల్లె, సున్న పురాళ్లపల్లె, మాలేపాడు, వెంకటాపురం, పోట్లదుర్తి, చిలమకూరు తదితర గ్రామాల ప్రజల ప్రాణాల్నికాలుష్యా నికి గురి చేస్తూ బూడిదను సరఫరా చేయు వాహనముల ద్వారా పరిమితికి మించి రెండింతల వాహనముల ద్వారా అధిక లోడు తో తడితో కూడిన బూడిదను తీసుకెళుతూ రోడ్ల పై కుప్పలు తెప్పలుగా రోడ్ల పై విదిలిస్తూ వెళుతున్నాయి. కొద్ది సేపటికి అది ఆరిన పిదప గాలి వీచిన సమయంలో వాహనములు వెళ్లే క్రమంలో ఆరిన బూడిద గాలికి పైకి లేచి వాహన చోదకులు, ప్రజలపై పడటం ద్వారా ముఖ్యముగా కంటి జబ్బు శ్వాశ కోశ వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధులు బారినపడి సమీప గ్రామాల ప్రజలు ప్రాణాంతక వ్యాధులకు గురవుతున్నారు. అధిక లోడు తీసుకెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని కలమల్ల ఎస్సై తిమోతి కి గ్రామ ప్రజలు వినతి పత్రం అందించారు. కలమల్ల ఎస్సై తిమోతి స్పందిస్తూ బూడిద రవాణా వాహనముల యజమానులు మరియు డ్రైవర్లు అందరితో త్వరలో ఒక సమావేశం ఏర్పాటుచేసి ఆర్‌టిపి పరిసర ప్రాంతాల ప్రజలు బూడిద వాహనముల వల్ల ఎదుర్కొనుచున్న సమస్యల్ని నివారించేందుకు తగు జాగ్రత్తలు పాటించే విధముగా అవగాహన కల్పించి అతి క్రమిస్తే తగు చర్యలు తీసుకోనీ సమస్య పరిష్కారం చేస్తానని కలముల్ల ప్రజలకి తెలిపారు



## ముగిసిన అంగన్ వాడి శిక్షణ తరగతులు

రాజుపాళెం,మేజర్ న్యూస్: బాల్యం నుంచే మంచి అలవాట్లు పద్ధతులు పెంపకంపైపిల్లలతల్లిదండ్రులకు అవగాహన అంగన్ వాడి కార్యకర్తలు కల్పించాలని రాజుపాళెం ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి విజయేశ్వరి తెలిపారు శనివారం మండలంలోని అంగన్ వాడి కార్యకర్తలకు మండల పరిషత్ సభ భవనంలో పోషణ్ భీ పఢాయి భీ పథకం పై ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలు ముగిశాయి ఈ పథకంపై ఐసిడిఎస్ సూపర్వైజర్లు శిక్షణ ఇచ్చారు దివ్యాంగుల పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి అభ్యసన విధానాన్ని తెలియజేశారు పిల్లల అభ్యాసం ముదింపుపై సమూహ చర్చా కార్యక్రమం నిర్వహించారు ప్రొజెక్టర్ ద్వారా ఈ పథకం విధివిధానాలను చూపించారు అంగన్ వాడి కేంద్రాల ద్వారా పిల్లలకుమెరుగైన సదుపాయాలు అందించడంలో కార్యకర్తలు హెల్పర్లు కృషి చేయాలన్నారు


## లక్ష్మీదేవి మృత దేహానికి నివాళు లర్పిస్తున్న టిడిపి నాయకులు



వేంపల్లె, మేజర్ న్యూస్ : వేంపల్లి దళితవాడకు చెందిన తెదేపా నాయకుడు కలమల్ల గిరితల్లి లక్ష్మీదేవి మృతి చెందిందిన విషయం తెలుసుకున్న మండల తెదేపా పరిశీలకుడు అజ్జుగట్టు రఘునాథరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ సింగారెడ్డి రామ ముని రెడ్డి, మండల టిడిపి ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర,అలి రెడ్డి పల్లె తెదేపా నాయకుడు ఏమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, వేమకుమార్ దళిత నాయకుడు ఈశ్వరయ్య శనివారం ఎస్సీ కాలనీ కి వెల్లి లక్ష్మీదేవి మృతదేహానికి నివాళులర్పించి సంతాపం తెలిపారు. పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు కొండయ్య తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళిక సమావేశం

పులివెందుల మేజర్ న్యూస్:- పులివెందులలోని ఐ జి కార్నర్ నందు కడప, అన్నమయ్య ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్వీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రెండవ బ్యాచ్ మూడు రోజుల ట్రైనింగ్ విజయవంతం చేయడం జరిగింది. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా గ్రామ సభ ఏ విధంగా చేయాలన్నది నాటక రూపంలో చేసి చూపించడం జరిగింది. ఒక సంఘం యొక్క సభ్యుల డేటా ఏ విధంగా తీసుకోవాలా అన్నది ఒక నాటక రూపంలో చేసి చూపించడం జరిగింది. రైతుల యొక్క డేటాను ఆన్లైన్ ద్వారా ఏ విధంగా సేకరించాలన్నది స్క్రీన్ పైన వేసి ఎక్స్ప్లెయిన్ చేసి తెలియజేయడం జరిగిందన్నారు. బీడు భూములు నవధాన్యాలను వేసుకుని వాటిని 60 రోజులకి భూమిలోకి కలుపుకోవడం వలన భూమి సారవంతం వచ్చి కర్బన శాతం అనేది పెరిగి భూమిలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది మంచి పంటలు వస్తాయని అన్నారు. రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ తాళం విజయ్ కుమార్, ముఖ్యమంత్రి ఆశయం ప్రతి ఒక్క రైతు కూడా ఎలాంటి రసాయనాలు వాడకుండా ప్రకృతి పరంగా దొరికే ఆవు పేడ మూత్రంతో ఘనజీవామృతం, ద్రవజీవామృతం, వాడుకుని పంటలు పండించాలని పురుగులు తెగులకు ద్రావణాలు కషాయాలు వాడుకుని పెట్టుబడిని తగ్గించుకొని దిగుబడి పెంచుకోవాలని ప్రతి సిబ్బంది కూడా వారి కేటాయించిన గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించి రసాయన రహిత ఆంధ్రప్రదేశ్ గా చేయాలన్నది




ప్రభుత్వం ఉద్దేశమని వారు అన్నారు. కార్యక్రమంలో డిపిఎం ఎస్ వి ప్రవీణ్ కుమార్,ఎన్ ఎఫ్ ఏ చంద్రమౌలేశ్వర్ రెడ్డి, రాజ్‌కుమార్, మేరీ,లోకేష్, చిరంజీవి, నరసింహారెడ్డి, రమణ నాయక్, ఎంప్టీ భాస్కర్‌రెడ్డి, శ్యామ్, వెంకటేశ్వర రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ప్రతాప్, శ్రీలక్ష్మి, నూర్జహత్, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ హాజరు కావడం జరిగింది.



## ఫారం పాండ్‌ను ప్రారంభించిన సర్పంచ్

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీ, చిన్న దాసరి పల్లి గ్రామంలో గెంటెం చెన్నమ్మ భూమి నందు 46 వేల రూపాయలతో ఫారం పాండ్ మంజూరు అయిన సందర్భంగా ఫారం పాండ్ ను చెర్లోపల్లి సర్పంచ్ ఎస్‌పిజిఆర్. ఉపాధి హామీ ఏపీవో ఓబులమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ గంగిరెడ్డితో కలిసి పనులు ప్రారంభించారు.

## భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్‌కు జోహార్లు.!




బద్వేల్ మేజర్ న్యూస్ దేశ స్వాతంత్ర సాధనకై తనువు చాలించిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌నునేటి యువతీ యువకులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని పిలుపునిచ్చారు. 23 సంవత్సరాల వయసులో దేశ స్వాతంత్రం కోసం చిరునవ్వుతో ఉరుకోయ్యలను ముద్దాడిన విప్లవ వీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌లను నేటి యువతీ యువకులు వారి స్ఫూర్తిని వారి ఆశయాలు ముందు తీసుకుపోవడమే మన ముందున్న తక్షణ కర్తవ్యం అని అలాగే వారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని పోరాటాలు నిర్వహించాలని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు చిన్ని పిలుపు నిచ్చారు శనివారం ఉదయం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సాధనకై బ్రిటిష్ దొరలకు వ్యతిరేకంగా నుగ్గు నుగ్గు మీసాల 23 సంవత్సరాల యువకుడు భగత్ సింగ్ దేహం ముక్కలైన నా దేశాన్ని కాపాడుకుంటామని నినాదిస్తూ పార్లమెంట్లో ఒక బాంబులు వేసి బ్రిటిష్ దొరలకు వ్యతిరేకంగా కరపత్రాలు చల్లి వందేమాతరం అనే నినాదాన్ని వినిపించడం గొప్ప విప్లవ కిశోరం భగత్ సింగ్ అన్నారు కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, బద్వేల్ రూరల్ కార్యదర్శి యు బాల గురయ్యా, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్ , వెంకటరమణ, నరసింహా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుంజయకుంట అభివృద్ధిని విస్మరించడం తగదు


కడప సిటీ మేయర్ న్యూస్ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం కడప నగరం 11 డివిజన్ మృత్యుంజయ కుంట లో ప్రచార చైతన్య యాత్రలు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని సిపిఎం నగర కార్యదర్శి ఏ రామ్మోహన్ జండా ఊపి ప్రారంభించారు. ప్రచార యాత్రలో స్థానికంగా సమస్యలు సిపిఎం ప్రతినిధి బృందం దృష్టికి తీసుకొచ్చారు ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ కడప మృత్యుంజయ కుంట దశాబ్దాల తరబడి పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఇంటి పన్ను ఆస్తి పన్ను నీటి పన్ను అన్ని రకాల పనులు కార్పొరేషన్ కడుతున్నారని అయినా కార్పొరేషన్ పాలక వర్గాలు మృత్యుంజయ కుంట నిస్మరించడం తగదని ఆయన తెలిపారు ఎన్నికల ముందు ఈ ప్రాంతాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన ప్రజా ప్రతినిధులు ఈరోజు అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజలు రోడ్లు డ్రైనేజీ మౌలిక వసతులు మాత్రమే అడుగుతున్నారని అవి కూడా కార్పొరేషన్ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు గాని ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా శోచనీయమని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో భూకబ్జాదారులు ప్రభుత్వ స్థలాలను కబ్జా గురిచేసి చేస్తా కూడా రెవిన్యూ అధికారులు కార్పొరేషన్ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోలేదని




ఆయన తెలిపారు మృత్యుంజయ కుంట రూపురేఖలు మారుస్తామన్న ప్రజాప్రతినిధులు ఈరోజు ఏమయ్యారని ఆయన ప్రశ్నించారు ప్రచార చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలపై రానున్న కాలంలో కడప కార్పోరేషన్ ఎదుట దశల వారి పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రచార యాత్రలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి దస్తగిరి రెడ్డి శ్రీనివాసుల రెడ్డి నగర కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు జమీల కుమారస్వామి రెడ్డి రవి శివరాం విజయ్ నరసింహ ఏం వెంకటేశ్వర్లు స్టీఫెన్ శంషాద్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## చేతిబోర్‌లకు మరమ్మత్తులు చేపట్టాలని వినతి

కలసపాడు: మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొం టున్న త్రాగు నీరు అందుబాటులో లేనందున మనుష్యులతో పాటు పశువులకు కూడా చేతి పంపుల ద్వారానే నీటికొరత అవసరం ఎంతైనా ఉందని త్రాగు నీరు కోసం మండలం లోని త్రాగు నీరు అందుబాటులోకి తేవాలని కోరుతూ శనివారం ఎంపీడీవో మహబూబ్ బీ కి సిపిఐ మండల కార్యదర్శి గుడీమే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగు నీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని స్థానిక ప్రజల కు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టేందుకు ఉపాధి సిబ్బంది కి,ఆదేశాలివ్వలని వారు కోరారు.మండల పరిధిలోనీ ప్రతి గ్రామం నుండి కనీసం రెండు బోర్లైన మరమ్మతులు చేపట్టి ప్రతి గ్రామము



నందు త్రాగు నీటి సౌకర్యకల్పించేందుకు ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలనీ వారు కోరారు. సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు



## దేవసాని చినగోవింద రెడ్డి 5వ వర్ధంతి

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్‌వైయస్సార్సీపి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి తండ్రి అయిన స్వర్గీయ దేవసాని చిన్న గోవింద్‌రెడ్డి ఐదవ వర్ధంతి కాశినాయన మండలం వరికుంట్ల గ్రామంలో నిర్వహించారు. ఆయన సమాధి వద్ద ఎమ్మెల్సీ దంపతులు, కాశినాయన మండలం జెడ్పిటిసి సత్య నారాయణ రెడ్డి, దేవసాని గోపీనాథ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కలసపాడు జడ్పిటిసి గిరిరెడ్డి మండలం సింగిల్ విండో చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మిద్దెల సర్పంచ్ వెంకట్రామిరెడ్డి ఓబుల్‌రెడ్డి పెద్ద సత్యంరెడ్డి జిల్లావి ద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు సాయినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## కాలువలు వేయకపోతే మోకాళ్ళతో నడిచి వస్తాం : కౌన్సిలర్లు



యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఇంటి, నీటి పన్నుల వసూలు కై, కుళాయి కనెక్షన్ కట్ చేయడం ఏమిటి అని వాదన కాలువలు వేయకపోతే మోకాళ్ళతో నడిచి వస్తానని కౌన్సిలర్ ఆవేశం అజెండా అంశాలను కౌన్సిలర్లకు చెప్పకుండా సిద్ధం చేయడం ఏమిటంటే మండిపాటు యర్రగుంట్ల మున్సిపల్ కౌన్సిలర్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులకు మధ్య వాదోప వాదములతో సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మహమ్మద్ అలీ, నాగిరెడ్డి, ఎరికల్ రెడ్డి కోఆప్షన్ సభ్యుడు సూర్యనారాయణ రెడ్డి వాదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యర్రగుంట్ల మున్సిపల్ ఏర్పడి సుమారు పది సంవత్స రాలు దాటిన ఇంతవరకు ఏ ఒక్కరు కూడా ఇంటి నీటి పన్ను వసూలు విషయంలో నీటి కుల కనెక్షన్లు కట్ చేసిన దాఖలాలు లేవు. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందంటూ వార్డులోని ప్రజలను అన్ని రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు అన్నారు. అజెండాను తయారు చేసేటప్పుడు అంశాలపై చెప్పకుండానే సిద్ధం చేయడం ఏమిటని వారు మండిపడ్డారు.

## ప్రపంచ నీటి దినోత్సవం వేడుకలు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో "ప్రపంచ నీటి దినోత్సవం" వేడుకలు శనివారం మార్చి 22న జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ మనందరికి నీరు విలువైనదని తెలిపి, పర్యావరణం చక్కగా ఉండటానికి, వ్యవసాయానికి, పారిశ్రామిక కార్యకలాపా లకు, ఆహార ఉత్పత్తుల రంగానికి ఈ నీరు చాలా అవసరమని అన్నారు. మానవ ఆరోగ్యం, పారిశుధ్యానికి నీరు ఎంతో అవసరమని, నీటి వనరులను వృధా కాకుండా చూసుకోవాలని లేకపోతే నీరు ప్రాథమిక అవసరం అయినప్పటికీ భవిష్యత్తులో స్వచ్ఛమైన సురక్షితమైన నీరు సులువుగా దొరకటం ప్రశ్నార్ధకమవుతుందని పేర్కొన్నారు. ఆహార ఉత్పత్తుల రంగాలలో నీరు వృధా కాకుండా తగినంత నీరు వాడుకోవటంలో ఫుడ్ టెక్నాలజిస్టులు పాత్ర కీలకం అని అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ మనం ఉచితంగా సహజ సిద్ధంగా దొరికే నీటిని వృధా చేయటం ఆపాలని, మనమందరం నీటి పొదుపు అలవాట్లను అలవర్చుకోవాలని, దైనందిన జీవితంలో నీటిని వృధా కాకుండా చూసుకోవాలని తెలిపారు. కళాశాల విద్యార్థినులు సుప్రియ, జ్యోతిర్మయి, మహాలక్ష్మి, భవాని, సంయుక్త, దివ్య ఈ 2025వ సంవత్సరం ప్రపంచ నీటి దినోత్సవం థీమ్ 'గ్లేసియర్ పరిరక్షణ' గురించి కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ నివేదిత ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా 'నీటిని సంరక్షించుకోవడం' అనే అంశం మీద కార్యక్రమంలో అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన సాహిత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ నివేదిత, అరుణ, డాక్టర్ కీర్తిరెడ్డి, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి సుబ్బారెడ్డి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి'ఎస్సై ఘన మద్దిలేటి

కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు పట్టణంలో శనివారం ఎస్సై గణ మద్దిలేటి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.

# కోవరంగుట్టపల్లిలో ముందస్తు ఉగాది సంబరాలు



సింహాద్రిపురం మేజర్ న్యూస్మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కోవరంగుట్టపల్లి లో నేడు విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరు కలిసి పాఠశాల వార్షికోత్సవం మరియు ఉగాది పండగ సంబరాలను (నూతన తెలుగు సంవత్సరాది లిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం లి)చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ముందుగా పాఠశాల ప్రాంగణం ను ఆకర్షనీయంగా విద్యార్థులు వేసిన అందమైన రంగవల్లులు, మరియు మామిడి తోరణాలు, టెంకాయపట్టలు, అరటిపిలకలతో అందంగా అలంకరించడం జరిగింది. తరువాత ప్రధానోపాధ్యాయులు శ్రీ %చీ%. రామసుబ్బారెడ్డి గారి ఆధ్వర్యంలోఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర, ప్రశాంతి, లక్ష్మి గౌరి, అంజలి, మారుతీ గార్లు పాఠశాల విద్యార్థుల చేత గణపతి, కలశ, సరస్వతీ పూజ కార్యక్రమం చేయించిన తర్వాత విద్యార్థులం దరికి లిఉగాది పండగ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ ప్రతి సంవత్సరం చైత్రమాసం శుక్లపక్షం పాడ్యమి తిథి నాడు నూతన తెలుగు సంవత్సరం ప్రారంభం అవుతుంది అని ఆరోజునలి ఉగాది పర్వదినం జరుపుకొంటారని లిలిఉగాది అంటేనే ఆనందం, ఆశ, కొత్త ప్రారంభాల పండగ అని ఈ ఏడాది మార్చి 30 వతేదిన ఉగాది పండగ జరుపుకోనున్నారని తెలియచేసారు తరువాత ఉగాది పచ్చడి ప్రాసస్త్యాన్నివివరిస్తూ ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు (తీపు, పులుపు,వగరు, ఉప్పు, కారం, చేదు)మన జీవితం లోని సుఖదుఖాలను, మంచిచెడు లను సమానం గా స్వీకరించాలని గుర్తు చేస్తాయని చెప్పడం జరిగింది. తరువాత షడ్రుచుల సమ్మేళనం అయిన లిలిఉగాది పచ్చడి లిలిని తయారు చేసి విద్యార్థులకు అందరికి ఇవ్వడం జరిగింది. తర్వాత అంగడి నాగేంద్ర గారి సౌజన్యంతో పాఠశాల లోని విద్యార్థులలో ఈ సంవత్సరం లో జరిగిన పరీక్షలలో ప్రతి తరగతి లో అత్యధిక మార్కులు తెచ్చుకొన్న నలుగురు కి ఆకర్షనీయమైన బహుమతులను,మిగతా విద్యార్థుల కు విద్యాసామాగ్రి ని ఇవ్వడం జరిగింది. తరువాత విద్యార్థులు, ఉపాధ్యాయులు సహపంక్తి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ,ఎన్ . రామసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర, ప్రశాంతి, లక్ష్మీగౌరీ, అంజలి, మారుతి,పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు పి శివకుమార్, వి పావని, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ,సి సురేంద్రనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బెట్టింగ్ యాప్స్ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి ఆధ్వర్యంలో "బెట్టింగ్ యాప్స అప్రమత్తత" పోస్టర్ విడుదల చేయబడింది. "బెట్టింగ్ యాప్స పట్ల అప్రమత్తంగా ఉండండి" "ఆనందాన్ని అనుభవించండి.. కానీ బెట్టింగ్ యాప్స వైపు వెళ్లొద్దు మొదట లాభాలు చూపించి, చివరికి దోచుకుంటాయి. ఆనందంగా మొదలై.. అలవాటుగా మారుతుంది వంటి సందేశాలతో కూడిన ఈ పోస్టర్ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గౌస్ పీర్ సేన (రిజిస్టర్ నం. 256/2024). అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్ రూపొందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరీ పీ.అలి ఖాన్, పీసీసీ డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, క్రైస్తవ మైనారిటీ జిల్లా అధ్యక్షురాలు పీ.డి. సంజయ్ కాంత్ అబ్దుల్ సత్తార్, హరి ప్రసాద్, రఫిక్ ఖాన్, సుబ్రహ్మణ్యం శర్మ, కదిరి ప్రసాద్ గౌడ్, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఇకపై బెట్టింగ్ యాప్స మాయాజాలానికి గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బాధితులు 1930 హెల్ప్లైన్ నంబర్కు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది.

# అనుమానాస్పద వ్యక్తులను గుర్తిస్తే సమాచారమివ్వండి : సీఐ నరేష్ బాబు



యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఎవరైనా తాను నీ బంధువులం టూ వచ్చే అపరిచితుల నుండి జాగ్రత్తగా ఉండి తమ విలువైన వస్తువులను కాపాడు కోవాల్సిన బాధ్యత ఉందని సీఐ నరేష్ బాబు తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ఇటీవల అపరి చితులు పట్టణంలో సంచరిస్తూ వృద్ధులను టార్గెట్ చేస్తూ మోసాలు చేస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో పలుచోట్ల మోసపూరితమైన సంఘటన చోటు చేసుకున్నాయని అన్నారు. వాటిపై ప్రత్యేక నిఘా ఉంచామని అన్నారు. ప్రజలు కూడా అప్రమత్తమై వారికి సంబంధిం చిన బంగారు ఇతర విలువైన వస్తువులను ఇంటిలో ఉంచకుండా బ్యాంకులలో ఉంచుకోవాలని సూచించారు. అంతేకాక ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. సీసీ కెమెరాలు వలన ఉపయోగాలు ఉన్నాయని దొంగతనాలు - చోరీలకు చెక్కు పెట్టచ్చు అన్నారు. ఇప్పటికీ పట్టణంలో చాలా నాణ్యత కలిగిన 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఎవరైనా అను మానితులు అపరిచితులు బయట తిరుగుతూ ఉంటే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలి అన్నారు. అపరిచితమైన వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకుండా వారికి విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉండాలని ప్రజలను ఆయన సూచించారు.



# వై.వీ.యూ. ఇన్చార్జ్ వీసీని కలిసిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్ యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావుని శనివారం తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ పరిధిలోని విద్యార్థు లకు వెంటనే ఉపాధి అవకాశాలు లభించే కోర్సులు తీసుకురావాలని ఉపకులపతి దృష్టికి తీసుకు వెళ్లారు. వై.వీ.యూ.లో నెలకొన్న పలు సమస్యలపై వినతిపత్రం అందించి త్వరితగతిన పరిష్క రించాలని కోరారు. అదే విధంగా కడప జిల్లా టీ.ఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రూపొందిం చిన "ఆత్మహత్యలు వద్దు – బ్రతికి సాధిద్దాం" అనే కరపత్రాలను వీ.సీ. శ్రీనివాసరావు చేత ఆవిష్క రింపజేశారు. వీసీ శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్సిటీలో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైవీయూ టీఎన్ఎస్ఎఫ్ నాయకులు భరత్ సింహా, అమృత్ కుమార్, అరవింద్ కుమార్, రంజిత్ నాయక్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఫరీద్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షుడు ఆధ్వర్యంలో సారే సమర్పణ




బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం నందు ఈనెల 24న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ధర్మపత్ని శ్రీమాతా గోవింద మాంబ పరమేశ్వరి అమ్మవారి జీవ సమాధి నిష్ట వహించిన పవిత్ర సుదినం సందర్భంగా ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఈనెల 24 సోమవారం సుప్రభాత సేవ , పంచామృత అభిషేకం, సహస్ర నామార్చన, మధ్యాహ్నం ద్వార పూజ , అన్నదానం కోలాటం, రాత్రికి క్రీ. శే చెప్పలి సాదు సావిత్రమ్మ ఉభయకర్తలు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమం ఆధ్వర్యంలో, రాత్రికి శ్రీ గోవిందమాంబ గ్రామోత్సవం నిర్వహించనున్నారు. భక్తులందరూ విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షుడు రామ స్వామి విలేకరులతో మాట్లాడుతూ మా విశ్వబ్రాహ్మణ, భక్తుల ఆధ్వర్యంలో విజయవాడ నుంచి సుమారు 200 మంది మహిళలతో అమ్మ వారికి పట్టు చీర (సారే) ఇవ్వన్నట్లు తెలిపారు. పలు సంస్కృతిక కార్య క్రమాలు ఉంటాయని తెలిపారు. కావున భక్తులు, విశ్వబ్రాహ్మ ణులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.




## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంలో కృషి : ఎంపిడిఓ

కలసపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కలసపాడు ఎంపీడీవో కార్యాల యం నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బోధన బోయిన నిర్మలా దేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశము నందు మండలంలోని ప్రజా సమస్యలపై చర్చించారు. యం పి డీ ఓ మహబూబ్ బీ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేయాలని అధికారులకు సూచనలు అందించారు. కార్యక్రమంలో మండల అన్ని శాఖల మండల అధికారులు , వైస్ ఎంపీపీ అన్నారెడ్డి విజయ భాస్కర్ రెడ్డి అంకన్నగారి గురువిరెడ్డి కో ఆప్షన్ మెంబర్, ఈవోపీఆర్డి మురళీమోహన్ అన్ని గ్రామ పంచాయతీ, సర్పంచులు, ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# చేనేతలందరికీ ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలి : శివ నారాయణ



జమ్మలమడుగు మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన చేనేత కార్మికులందరికీ 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని ఎటువంటి షరతులు కోతలు వంటివి లేకుండా అందరికీ అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ తెలిపారు. శనివారం నాడు మైలవరంలో విద్యుత్ శాఖ ఏఈ సుహాసిని కీ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని అనేక దపాల పోరాటాలు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని దాని ఫలితంగా గతంలో ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు 2 యూనిట్లు పవర్లు వారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తామని ప్రకటించడం జరిగిందని దీని చేనేత సంఘంగా స్వాగతిస్తున్నామని అయితే చేనేత కార్మికులకు ఎటువంటి షరతులు వంటివి విధించకుండా అందరికీ వర్తింపజేయాలని కోరుతున్నామన్నారు. పథకం అమలులో జాప్యం వహించకుండా త్వరగా తిను ఈ పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ పథకం అమలు అయితే ఎంతో మంది పేద మధ్య తరగతికి చెందిన ఇచ్చిన కార్మికులు ఉపయోగపడుతుందని ఈ పథకం అమలు కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ ముని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపిక



వేంపల్లె మేజర్ న్యూస్ : విక్సిత్ భారత్ యూత్ పార్లమెంట్ రాష్ట్ర స్థాయి పోటీలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికైనట్లు ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా పేర్కొన్నారు. జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో కేఎస్ఆర్ఎం కళాశాలలో విక్సిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 రీజనల్ స్థాయి పోటీలు జరిగినట్లు తెలిపారు. ఈ పోటీలకు కడప, అన్నమయ్య జిల్లాల నుండి దాదాపు 200 మంది విద్యార్థులు హాజరైనట్లు చెప్పారు. దీంతో ఈ పోటీల్లో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న దస్తగిరి బాష, కంభగిరి స్వామి, హేమంత్ కృష్ణ, వెంకట సాయినాథ్ రెడ్డి అనే విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటిలకు ఎంపికైనట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా డైరెక్టర్ కుమార స్వామి గుప్తా అభినందనలు తెలిపారు. అలాగే శనివారం విద్యార్థులను పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ కూడ అభినందించారు. జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన 10 మంది విద్యార్థులలో నలుగురు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయమని అన్నారు. జాతీయ సామజిక సేవ 6వ సంఘం అధికారి డా. కోనప్ప, సహాయ ఆచార్యులు డా. కల్యాణ చక్రవర్తి పర్యవేక్షణలో విద్యార్థులు రాణించారని చెప్పారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో కూడ రాణించాలని కోరారు. విద్యార్థులను అభినందించిన వారిలో అకడమిక్ డీన్ రమేష్ కైలాష్, అధ్యాపకులు ఉన్నారు.

# లింగాల మండలంలో సోషల్ ఆడిట్



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలో ఎంపీడీవో ఆఫీసు నందు జరిగిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2023 నుండి మార్చి2024 మధ్యకాలంలో జరిగిన పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదిశేశారెడ్డి అధ్యక్షత వహించారు. (14 కోట్లకు పైగా నిధుల వినియోగం) ఈ సందర్భంగా ఆయన మండలంలో గత ఏడాది కాలంలో 1,326 పనులు జరిగినట్టు వెల్లడించారు. ఈ పనుల కోసం మొత్తం రూ. 14,01,49,265లు ఖర్చు చేసినట్టు వారు తెలిపారు. ఇందులో లేబర్ చెల్లింపులకు రూ. 5,35,94,697లు మెటీరియల్ ఖర్చులకు రూ. 8,65,54,568లు మంజూరు చేశారు. సామాజిక తనిఖీలో నిధుల చెల్లింపులో పొరపాట్లు వెలుగుచూడగా చర్యలు సామాజిక తనిఖీ అనంతరం మొత్తం 19 గ్రామ పంచాయతీలలో 16 పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం జరిగినట్టు గుర్తించారు. సుమారు రూ.43,164లను రికవరీ చేయాల్సిందిగా సంబంధిత అధికారు లకు పీడీ ఆదిశేశారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. కాంట్రాక్టర్లకు ముందస్తు చెల్లింపులపై పెనాల్టీ మట్టిముగ్రం రోడ్ల నిర్మాణ పనుల నిధుల చెల్లింపులో నియమ నిబంధనలను పాటించలేదని తేలింది. పద్ధతి ప్రకారం, మొదట లేబర్ బిల్లులను చెల్లించి, తరువాత మెటీరియల్ బిల్లులు మంజూరు చేయాల్సి ఉంది. అయితే, అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లకు ముందుగానే మెటీరియల్ బిల్లులు చెల్లించారని తేలింది. దీనిపై రూ. 1,36,000 పెనాల్టీ విధిస్తూ సంబంధిత అధికారులను పీడీ మందలించారు. ఇక నుంచి ఇటువంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలని వారు ఆదేశించారు. సమావేశంలో డివిఒ రామలింగేశ్వర రెడ్డి, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సోమశేఖర్ రెడ్డి, విజిలెన్స్ అధికారి విజయ భాస్కర్, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, జాతీయ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంవి యాక్ట్ ఉల్లంఘనలపై స్పెషల్ డ్రైవ్

**హెల్మెట్ , సీట్ బెల్టులు ధరించండి.., ప్రాణాలు కాపాడుకోండి**

**రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు సహకరించాలి**

**జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ వెల్లడి**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ప్రజలకు సూచించారు. శనివారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు, ఎం.వి యాక్ట్ ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్.పి గారు తెలిపారు. హెల్మెట్ , సీటు బెల్టు ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని,హెల్మెట్ , సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణాలను సురక్షితం గా ఉంచుకోవచ్చన్నారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో సైబర్ నేరాలు తదితర అంశాలతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్టు జిల్లా ఎస్.పి తెలిపారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి... కార్లు, జీపులు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు వేసుకోవాలని ఎస్.పి తెలిపారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, నిర్లక్ష్యపు డ్రైవింగ్, వేగ నియంత్రణ లేకుండా వాహనాలు నడిపేవారు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని కేసులు నమోదు చేశామని ఎస్.పి గారు తెలిపారు. ... మొబైల్ మాట్లాడుకుంటూ డ్రైవ్ చేయకుండా జాగ్రత్తలు...ఓవర్ లోడింగ్ తో వెళ్లే ఆటోలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై స్టిక్కర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీ లు ముద్రించి పట్టణాలతో పాటు గ్రామాల్లో అతికిస్తూ ప్రజల్లో అవగాహన తెస్తున్నామన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని, తద్వారా ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటుందన్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఆ కుటుంబాలు ఆసరా కోల్పోయి రోడ్డున పడుతున్నాయని గుర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల శ్రేయస్సే ముఖ్యం : డీఈవో



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, జిల్లాలోని అన్ని పాఠశా లలలో ఒంటిపూట బడి ని అమలు చేయాలని సంధాలకులు, పాఠశాల విద్య, ఆంధ్ర ప్రదేశ్ వారు ఆదేశించ డం జరిగిందని డీఈవో ఎస్ షంషుద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణ చైతన్య కొన్ని ప్రైవేటు పాఠ శాలలు నిబంధనలను ఉల్లంగించి రెండు పూటలు పాఠశాలలు నడు పుతు న్నారని ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు అకిరా నందన్ ఫిర్యాదు చేశారని తెలిపారు.సంచాలకులు, పాఠశాల విద్య ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వుల ను అన్నిపాఠశాలల యాజమా న్యముల వారు తప్పక పాటించా లని సూచించారు. ఇందులో బాగంగా మండల విద్యాశాఖాధికారులకు, ఉప విద్యాశాఖాధికా రులకు ఉత్తర్వులు జా రీ చేశామని చెప్పారు.ఏదైనా ప్రైవేట్ పాఠశాలలు అధికారుల ఆదేశాలను ఉల్లంఘిం చినచో వాటి గుర్తింపు రద్దు వంటి కఠిన చర్యలకు గురవుతాయని, దీనికి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వు లు జారీ చేయడ మైందని జిల్లా విద్యా శాఖా ధికారి, డా ఎస్.షంషుద్దీన్ తెలిపారు.

# వేసవికాలంలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

**సీఐ రోషన్ ఎస్ఐ ప్రతాపరెడ్డి**



కమలాపురం మేజర్ న్యూస్ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మరిన్ని చలివేంద్రం ఏర్పాటు చేయాలని సిఐ రోషన్ తెలిపారు శనివారం నగర పంచాయతీ పరిధిలోని మన ఊరు సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక క్రాస్ రోడ్డు నందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రతాప్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో దాతలు ముందుకొచ్చి మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి అని పిలుపునిచ్చారు.ఎస్సై ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వలన ఎందరికో దాహం తీర్చిన వారవుతామని పేర్కొన్నారు. అతిధుల చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మన ఊరు సేవా సమితి అధ్యక్షుడు శీలం శ్రీనివాసులు సభ్యులు,అంతోని, వెంకటేష్, విజయ్.పుల్లయ్య, సిఐటియు ఆటో స్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.

# వేంపల్లె ప్రజల త్రాగు నీటి సమస్యను పరిష్కరించండి

**డాక్టర్ ఎన్. తులసిరెడ్డి**

వేంపల్లె, మేజర్ న్యూస్ : వేంపల్లి త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం తక్షణం చర్యలు తీసుకోవాలని శనివారం కాంగ్రెస్ నాయకులు వేంపల్లి మండల తహసీల్దార్ వై.హరినాథ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి మాట్లాడుతూ వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ లో దాదాపు 40వేల జనాభా వుందనీ, ఎండాకాలం ప్రారంభం లోనే త్రాగునీటి సమస్య ఉత్పన్నం కావడం శోచనీయం అన్నారు. ఇప్పటికే కొన్ని బోర్లు ఎండిపోయాయి. రాబోవు రోజుల్లో మరిన్ని బోర్లు ఎండిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని మోట్లో శని వుంది అన్నట్లు పక్కనే పాపాఘ్ని నదీ వున్నప్పటికీ వేంపల్లి ప్రజలు దాహార్తికి గురికా వడం శోచనీయం. అక్రమ ఆక్రమణల కారణంగా పాపాఘ్ని నదీ విస్తీర్ణం కుంచించుకు పోయింది. నదీ గర్భంలో అనేక అడుగుల లోతున ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయి. నదీ గర్భం నుండే చుట్టు ప్రక్కల పల్లెలకు త్రాగునీటి సరఫరా అవుతుంది. పైకారణాలవలన, అనావృష్టి వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోయాయి. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించాలి. వెలిగల్లు రిజర్వాయర్ నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని,అక్రమ ఇసుక త్రవ్వకాలను, నదీ ఆక్రమణలను అరికట్టాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



పులివెందుల నియోజకవర్గం సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్ బాబు, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాజనేయ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,రమణ, నాగరాజు, వినయ్, రవి, బద్రి, వేమా నాగరాజా, వేమయ్య, సాయి,విజయ్ , చందూ పాల్గొన్నారు.

# యామవరం గ్రామ సందర్శన



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా శనివారం ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామాన్ని సందర్శించినట్లు ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎస్ డబ్ల్యూ పిసి, శానిటేషన్, ఉపాధి హామీ పనులు, అంగన్వాడి స్కూల్, ఎలిమెంటరీ స్కూల్, క్యాటిల్ షెడ్, సచివాలయం లను సందర్శించి, పలు సూచనలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డి వీరభద్రుడు తదితరులు పాల్గొనడం జరిగిందని ఎంపీడీవో ముకుందారెడ్డి వివరించారు.

# వాహనదారులకు సూచనలు-సలహాలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలోని వాహనదారులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక సూచనలు కల్పించిన బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్రశేఖర్, స్థానిక ఐదు రోడ్ల కోడలి నందు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ప్రతి వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిన మైనర్ బాలుర వాహనాలు నడిపిన చట్టరీతం నేరమని ప్రతి వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ నిబంధనలను చూచనలను వ్యతిరేకించకుండా ప్రతి ఒక్కరు పాటించాలని వారికి వాహన దారులకు సూచించారు వాహనాలు నడిపేవారు లైసెన్సు, ఆర్ సి, సి బుక్కు, తప్పనిసరి ఉపయోగించుకోవాలని సీట్ బెల్ట్, టు వీలర్ వాహనాలకు హెల్మెంట్ ధరించాలని ఏ ఒక్క నిబంధన వ్యతిరేకించిన వారిపై చట్టరితంగా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు ఎక్కువ శాతం మైనర్ బాలులు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని తల్లిదండ్రులు కూడా వారి బిడ్డలను వాహనాలు ఇవ్వద్దని పోలీసు సూచనలను పాటించే విధంగా చూడాలని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, మైదుకూరు, రూరల్ సీఐ శివశంకర్ సూచనలతో వాహనదారులకు అవగాహనను కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో, వారి సిబ్బంది వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు యువ నాయకుడు కానాల మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలోని రేకులకుంట గ్రామ పంచాయతీ డి.అగ్రహారం గ్రామవాసి మండల తెలుగు దేశం పార్టీ యువ నాయకులు, డైనమిక్ లీడర్ పారి శ్రామికవేత్త కానాల మల్లికార్జున్ రెడ్డి 39వ జన్మదిన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్ను పల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నేడు ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా మరెన్నో జన్మదిన శుభాకాంక్షలు జరుపుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు మాట్లాడుతూ నిత్య కృషివలుడు వేసే ప్రతి అడుగు జనం కోసం ప్రతి ఆలోచన ప్రగతి కోసం అనుక్షణం పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్న సహృదయులు స్నేహశీలి అందరివాడు తెదేపా యువ నాయకులు పారిశ్రామికవేత్త కానాల మల్లికార్జున్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం



**పులివెందుల క్రైమ్, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణములో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హాజీ వలి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కడప జిల్లా యస్.పి ఈజీ అశోక్ కుమార్ ఆదేశాలపై, పులివెందుల డి.యస్.పి,. బుక్కే మురళి ఉత్తర్వులపైన, స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈ దినము పులివెందుల పట్టణము నందు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హాజీవలి తన సిబ్బందితో కలసి మైనర్లు నడుపుచున్న వాహనాలను సీజ్ చేసి,వారి తల్లితండ్రుల సమక్షంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు సమావేశపరిచి వారందరికీ కౌన్సెలింగ్ నిర్వహించడమైనది. అదేవిధముగా మైనర్లకు బైకులు ఇవ్వటము వలన మైనర్లతో పాటు వారి సంరక్షకులపైన మరియు సంభందిత వాహన యజమానులపై చట్టపరంగా తీసుకొను చర్యల గురించి వారికి హెచ్చరించడమైనది. అదేవిధముగా హెల్మెట్ లేకుండా బైకులునడుపుట వలన, రాష్ డ్రైవింగ్, మద్యము సేవించి వాహనాలు నడుపుట వలన, ట్రిపుల్ రైడింగ్ వలన నూతనముగా అమలులోకి వచ్చిన చట్టాల గురించి వివరించడమైనది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనత నివారించండి -మహిళా ఆరోగ్యాన్ని కాపాడండి



**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిది లోని కొంగలవీడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో జిల్లా టాస్కోర్స్ టీము సందర్శించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నపిల్లలకుఆడోలో సెంటు గర్ల్స్ రక్తహీనత లేకుండా చూసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొనడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా స్టాటికల్స్ ఆఫీసర్ ఏ. రమేష్ రెడ్డి మాట్లాడుతూ రక్తహీనత లేకుండా ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు చేయించి రక్తహీనత ఉన్నటువంటి వారికి ఐరన్ మాత్రలు పోషకాహారము అందించవలసినదిగా పేర్కొనడమైనది అదేవిధంగా సచివాలయం పరిధిలోని గర్భిణీ స్త్రీలు అందరికీ కూడా బాలింతలకు రక్త పరీక్షలు చేయించి రాక్షసి లో అంతర్జాలంలో నమోదు చేయవలసినదిగా పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ అరుణకుమారి డిపిఎంఓ నారాయణ హెచ్ ఎం ఐ ఎస్ రాజశేఖర్,ఏ. యస్.ఓ జాకబ్, బి వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రివతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,, ఏ. ఎన్. యం.ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# మానవత్వం చాటుకున్న మేఐ హెల్ప్‌యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తుతెలియని వృద్ధుడు చికిత్స పొందుతూ మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి రెండు రోజులు గడిచిన బందువులు ఎవరు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ రావు ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు ఉదయం 09:30 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ సుమన్ బాబు,శ్రీరామ్,ప్రసన్న కుమార్, కిరణ్ కుమార్,రమేష్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 9182244150ఈ నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరుచున్నాము.

# పార లీగల్ వాలంటరీలకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రోగ్రాం




కడప, **మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జి.శ్రీదేవి, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు పార లీగల్ వాలంటరీలకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ న్యాయ సేవా సదన్ కడప నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారా లీగల్ వాలంటరీ యొక్క పాత్ర, డ్రెస్ కోడ్, ప్రవర్తన మరియు నీతి ప్రమాణాలు మరియు లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987, రాజ్యాంగం ప్రవేశిక ప్రాథమిక హక్కులు ఆర్టికల్స్ 14, 15, 16, 19, 21, 22 ప్రాథమిక విధులు, కుటుంబ చట్టాలు పి ఎన్ డి టి చట్టం, డివిసి చట్టము, జువినయిల్ జస్టిస్ చట్టము చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పాత్ర జూనియర్ జస్టిస్ బోర్డు పాత్ర చట్టంతో పిల్లల సంఘర్షణ, మహిళలపై నేరాలు, పారా లీగల్ వాలంటరీల యొక్క విధులు, లీగల్ ఎయిడ్ క్లినిక్ విధులు, నల్సా పథకములు, ఉచిత న్యాయ సహాయము, పారా లీగల్ వాలంటరీలు మరియు లీగల్ ఎయిడ్ క్లినిక్ లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమములో ట్రైని న్యాయమూర్తులు అయిన పులివెందుల జూనియర్ సివిల్ జడ్జ ఎం చంద్రశేఖర్ రెడ్డి, ప్రొద్దుటూరు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె సురేంద్రనాథ్ రెడ్డి, రైల్వే కోడూరు జూనియర్ సివిల్ జడ్జి పి తేజ సాయి లు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్ హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పి మనోహర్ మరియు పి ప్రవీణ్ కుమార్ మరియు పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు.